కార్యకర్తలకు అండగా ఉంటా

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

గాజులపల్లిలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి తెలంగాణ తల్లి ఫొటో జ్ఞాపికను అందిస్తున్న దీనేశ్‌రెడ్డి, నాయకులు

రాయపోల్,జనవరి 2 : ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకూ అండగా ఉంటానని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలంలోని గాజులపల్లి గ్రామ బీఆర్ఎస్ కార్యకర్త దినేశ్‌రెడ్డి కూతురు పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి తెలంగాణ తల్లిఫొటోను జ్ఞాపికగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే కాలంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని భరోసా కల్పించారు. అధికారంలో లేమని బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దని పార్టీకి కష్టకాలంలో అండగా ఉండాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్‌గౌడ్, దౌల్తాబాద్ మండలాధ్యక్షుడు రహీముద్దీన్, దొమ్మట మాజీ సర్పంచ్‌లు మోహన్‌రావు, అప్పవారు శ్రీనివాస్, మండల నాయకులు గాడి అంజి సల్లస్వామి, బ్రహ్మానందరెడ్డి, నిఖిల్ రెడ్డి, ప్రేమ్‌కుమార్, ఏసుప్రభు, కనుకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సిద్దిపేటలో ర్యాలీ తీస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు

సిద్దిపేట, జనవరి 2 : తమ సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సమగ్ర శిక్షా అభియాన్ సిద్దిపేట జిల్లా కోశాధికారి కరుణాకర్, సభ్యురాలు కరుణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు గురువారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షా అభియాన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 24వ రోజు సమ్మెలో భాగంగా సిద్దిపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఉద్యోగులు సుధాకర్, మ ల్లేశం, నవిత, సరిత, మౌనిక పాల్గొన్నారు.

జనార్దన్ మృతి పార్టీకి తీరనిలోటు

వర్గల్,జనవరి 2 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, వర్గల్ మండల ఎంపీటీసీల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి తున్కిఖల్సా గొడుగు జనార్దన్ అకాల మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని ఉమ్మడి జిల్లా మెదక్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం తున్కిఖల్సాలో జనార్దన్ మృతదేహాన్ని సందర్శించిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎస్సీసెల్ నాయకులుగా, ఎంపీటీసీగా జనార్దన్ పార్టీ కార్యకలాపాల్లో క్రీయాశీలక పాత్ర పోషించారని వారు తెలిపారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్ దవాఖానలో చికిత్సపొందుతూ బుధవారం రాత్రి మృతిచెందారు. మాజీ ఎంపీపీ గడ్డమీది కళావతిరాములు గౌడ్, జాలిగామ లతారమేశ్ గౌడ్, నాయకులు గ్రామ మాజీ సర్పంచ్‌లు గంగుమల్ల శ్రీనివాస్‌రెడ్డి,కటికె సంధ్యా జానీ, నాయకులు రామ్‌లక్ష్మణ్, బాబుగౌడ్, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జనవరి 2: గజ్వేల్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన శనిగరం భిక్షపతికి గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నవాజ్, కౌన్సిలర్ చందు, నాయకులు నరేశ్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. పట్టణానికి చెందిన బయ్యన్నగారి పెద్ద రాములు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులకు ఇబ్బందులు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 2 : సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై ఎమ్మార్సీకి పంపడంతో విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనలో ఇబ్బందులు వస్తున్నాయని టీపీటీఎఫ్ ఉపాధ్యాయ శాఖ అక్బర్‌పేట-భూంపల్లి మండలాధ్యక్షుడు పెరుమాండ్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి, డిప్యూటేషన్ ఉత్తర్వూలను వెంటనే ఉప సంవరించుకోవాలన్నారు.

ఎల్లుపల్లి పోచమ్మ ఆలయానికి గ్రానైట్ అందజేత

విరాళంగా అందజేసిన గ్రానైట్‌తో నాయకులు

సిద్దిపేట, జనవరి 2 : సిద్దిపేట అర్బన్ మండల ఎల్లుపల్లిలో నిర్మిస్తున్న పోచమ్మ అమ్మవారి దేవాలయానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు గ్రానైట్‌ను విరాళంగా అందజేశారు. దేవాలయం నిర్మాణానికి సహాయం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావును కోరగా, రూ. లక్ష విలువ గల గ్రానైట్‌ను అందించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ ఐరేని రమేశ్, నాయకులు దేవాలయం వద్దకు గ్రానైట్ తీసుకువచ్చి ఆలయ కమిటీకి అందజేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

పింఛన్ కోసం వృద్ధుల పడిగాపులు

చేర్యాల, జనవరి 2 : నెలనెలా తమకు అందాల్సిన పింఛన్ సకాలంలో రాకపోవడంతో మండలంలోని గుర్జకుంట గ్రామానికి చెందిన వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సకాలంలో పింఛన్ అందించాల్సిన పోస్టల్ సిబ్బంది గురువారం సాయంత్రం వరకు పత్తా లేకపోవడంతో వృద్ధులు, దివ్యాంగులు గంటల పాటు వేచి చూసి తిరిగి వెళ్లిపోయారు. గ్రామం మధ్యలో ఉన్న పోస్టల్ కార్యాలయ గది మరమ్మతులకు రావడంతో గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉన్న రైతువేదికలో ప్రతి నెలా పింఛన్లు ఇవ్వడంతో పాటు ఇతరాత్ర పనులను చేసుకునేందుకు పింఛన్ అందిస్తున్న పోస్టల్ సిబ్బందికి గ్రామస్తులు ఏర్పాట్లు చేశారు. బుధవారం పింఛన్ ఇస్తారని భావించిన పింఛన్‌దారులు కిలోమీటర్ దూరంలో ఉన్న రైతు వేదిక వద్దకు వచ్చి మొదటి సంవత్సరం రోజున సాయంత్రం వరకు వేచి ఉండి తిరిగివెళ్లిపోయారు. రెండో రోజు అధికారులు లేదా సిబ్బంది వచ్చి తమకు పింఛన్ అందిస్తారని తిరిగి రైతు వేదిక వద్దకు వచ్చి పింఛన్‌దారులు సాయంత్రం వరకు పడిగాపులు కాశారు. అయినప్పటికీ పింఛన్ అందించాల్సిన పోస్టల్ అధికారులు, సిబ్బంది మాత్రం గ్రామానికి రాకపోవడంతో రైతువేదిక వద్ద పింఛన్‌దారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ఉన్నతాధికారులు స్పందించి పింఛన్‌దారుల సమస్యను పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో మహబూబ్ అలీని ఫోన్‌లో వివరణ కోరగా మొదటి సంవత్సరం రోజున సెలవని, కార్యాలయ పనులు ఉండడంతో కార్యదర్శి తమ కార్యాలయంలో ఉన్నట్లు తెలిపారు. అయినప్పటికీ పింఛన్ పోస్టల్ శాఖ వారు అందిస్తున్నారని వివరించారు.

గుర్జకుంట రైతు వేదిక వద్ద వేచి ఉన్న పింఛన్‌దారులు

తడి, పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలి

హుస్నాబాద్‌టౌన్, జనవరి 2 : తడి, పొడిచెత్తను వేరుచేసి ఇస్తేనే వాహనంలోకి తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ సూచించారు. హుస్నాబాద్ పట్టణంలోని డీఆర్ఎసీ, వైకుంఠ ధామాన్ని ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం చెత్తను తరలించే వాహన డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఇండ్ల నుంచి సేకరించే చెత్తను తప్పనిసరిగా వేరుచేసి ఇవ్వాలని ఆయా కుటుంబాలకు సూచించాలన్నారు. చెత్తను వేరుచేసి ఇవ్వనిపక్షంలో వాహనంలోకి తీసుకోవద్దని ఆయన స్పష్టం చేశారు. చెత్తను వేరుచేసి ఇస్తేను కంపోస్టు తయారుచేసేందుకు అవకాశం ఉంటుందనే విషయాన్ని గుర్తించాలని కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవి కుమార్ తదితరులు ఉన్నారు.

డీఆర్‌సీలోని చెత్తను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

కళాశాలకు ఫ్యాన్లను బహూకరిస్తున్న సీపీడీపీ సభ్యుడు లక్ష్మణ్

గజ్వేల్, జనవరి 2: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు యూనివర్సిటీ పరిధిలో ఉత్తమ ఫలితాలుసాధించేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గ్రూప్‌ల వారిగా సిల్వర్ మెడల్స్‌ను అందిస్తామని కళాశాల సీపీడీసీ సభ్యుడు తలకొక్కుల లక్ష్మణ్ తెలిపారు. గురువారం కళాశాలకు ఎనిమిది ఫ్యాన్లను బహూకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీతత్వంతో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పతకాలను గెలుచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అనితఅబ్రహం, కౌన్సిలర్ దుర్గాప్రసాద్, కృష్ణకాంత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వాహనదారులకు జరిమానా

సిద్దిపేట టౌన్, జనవరి 2 : మద్యం తాగి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. సిద్దిపేట ట్రాఫిక్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలను నడుపుతున్న 31 మందిని పట్టుకున్నారు. ఈ మేరకు స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ఎదుట హాజరుపరిచారు. విచారణ జరిపిన న్యాయమూర్తి వాహనదారులకు రూ. 69వేల జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు.

ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్ ఆవిష్కరణ

ఎస్‌జీటీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పాధ్యాయ సంఘాల నాయకులు

అక్కన్నపేట, జనవరి 2: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పీఆర్టీయూ, ఎస్‌జీటీయూ ఉపాధ్యాయ సంఘాల నూతన సంవత్సర క్యాలెండర్‌లను వేరువేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లకు డ్యూటీ సర్టిఫికెట్లు, గౌరవ వేతనం త్వరగా అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జయరాం, ఎంఈవో రంగ, ఎంపీవో మోహన్, ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు సర్దార్, నాగేశ్వర్‌రావు, మల్లేశం, సిద్ధయ్య, మొగిలి, శ్రీనివాస్, కనకయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

టీఎస్ యూటీఎఫ్ రూపొందించిన క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట కమాన్, జనవరి 2 : టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా వారు రూపొందించిన క్యాలెండర్, డైరీని సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి గురువారం సిద్దిపేటలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల విద్యాధికారి యాదవరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ సామాజిక బాధ్యత గల సంఘంలో పని చేస్తూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న అందరికీ అభినందలు తెలిపారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట కిరణ్, జిల్లా కార్యదర్శులు ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, కనకరాజు, జిల్లా కమిటీ సభ్యులు కనకయ్య, నరసింహులు, రాజు, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఎంపిక

జగదేవపూర్ జనవరి 2 : మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని జ్యోత్స్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ స్లీవరాజ్ పీడీ అనంతరాములు తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థినని అభినందించారు. అండర్ 14 విభాగం కిక్ బాక్సింగ్ పోటీల్లో జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిందని తెలిపారు. కిక్ బాక్సింగ్ పోటీల్లో ఉత్తమ కనబరిచిన విద్యార్థినిని జ్యోత్స్నను అభినందించడతో పాటు క్రీడల్లో మరిన్ని పతకాలు సాధించాలని సూచించారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

కాలనీ వాసులకు అవగాహన కల్పిస్తున్న సీఐ ఉపేందర్

సిద్దిపేట టౌన్, జనవరి 2 : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ అన్నారు. సర్కిల్ పరిధిలోని బృందావన కాలనీ వాసులకు గురువారం సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో చోరీలు, అసాంఘిక కార్యక్రమాలను నిర్మూలించవచ్చని చెప్పారు. సీసీ కెమెరాలు బిగించుకోవడంతో నిరంతరం రక్షణగా నిలుస్తాయన్నారు.

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

మద్దూరు (ధూళిమిట్ట), జనవరి 2 : సోషల్ మీడియాకు విద్యార్థులు దూరంగా ఉండాలని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాలలో సైబర్ మోసాలు, మహిళల రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, మత్తుపదార్థాల వల్ల జీవితాలు నాశనమవుతాయని తెలిపారు. ఎంఈవో వరదరాజు, హుస్నాబాద్ షీటీమ్ సభ్యులు హెడ్‌కానిస్టేబుల్ సదయ్య, కానిస్టేబుళ్లు ప్రశాంతి, కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై షేక్ మహబూబ్

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సిద్దిపేట టౌన్, జనవరి 2 : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సిద్దిపేట వన్ టౌన్ సీఐ వాసుదేవరావు సూచించారు. పలు విద్యాలయాల్లో గురువారం మహిళ రక్షణ, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ఈవిటీజింగ్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు వ్యవసనాలకు బానిస కావద్దన్నారు. అంతకు ముందు మహిళా రక్షణ చట్టాలను వివరించారు. ప్రిన్సిపాల్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ వాసుదేవరావు

గజ్వేల్: మాట్లాడుతున్న సీఐ సైదా

విద్యార్థి దశ చాలా కీలకం

గజ్వేల్, జనవరి 2 : విద్యార్థి దశ చాలా కీలకమైందని జీవితంలో విద్యార్థి దశ తిరిగి మళ్లీ ఎప్పుడూ రాదని సీఐ సైదా అన్నారు. గురువారం పట్టణంలోని ప్రగతి కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఏమీ సాధించాలన్న ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చదువుకోవడం వల్ల భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందన్నారు.

నేటి నుంచి జాతీయ సదస్సు

సిద్దిపేట టౌన్, జనవరి 2 : తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఈ నెల 3,4న సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ స్థాయి సదస్సును నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, సెమినార్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, మదన్ మోహన్ గురువారం తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సులో వివిధ రాష్ట్రాల పరిశోధకులు వారి వారి పరిశోధన పత్రాలను సమర్పిస్తారన్నారు. సెమినార్‌లో మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, వంటి వివిధ రాష్ట్రాలను నుంచి ప్రతినిధులు తరలివస్తారన్నారు.

ఉపాధ్యాయులకు 50 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి

అక్బర్‌పేట-భూంపల్లి మానవ వనరుల కేంద్రం ఆవరణలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో అంజాగౌడ్, ఉపాధ్యాయులు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 2 : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్‌సీ ఫిట్‌మెంట్ 50 శాతం ప్రకటించి, కనీసం 2 డీఏలను విడుదల చేయాలని పీఆర్టీయూ ఉపాధ్యాయ, శాఖ అక్బర్‌పేట-భూంపల్లి మండలాధ్యక్షుడు సిద్ధి వెంకటేశం అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రం మానవ వనరుల కార్యాలయం ఆవరణలో 2025 క్యాలెండర్‌ను ఎంఈవో అంజాగౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, నర్సింహారెడ్డి, బాకిషన్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

డీటీఎఫ్ క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న ఎంఈవో వరదరాజు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 2 : మద్దూరు మండలంలోని రేబర్తి హైస్కూల్‌లో డెమోక్రటిస్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్లను గురువారం ఎంఈవో వరదరాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రభాను, కిష్టయ్య, మండల బాధ్యులు మల్లేశం, నర్సింహులు, రాములు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు

మాజీ మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నూనె కుమార్ యాదవ్

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 2 : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును గురువారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కొండపాక మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

రసూలాబాద్ గౌడ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

కొమురవెల్లి, జనవరి 2 : మండలంలోని రసూలాబాద్ గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని స్థానిక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా పచ్చిమడ్ల ఎల్లయ్యగౌడ్, ఉపాధ్యక్షుడిగా మెరుగు కనకయ్య, బొమ్మకంటి కనకయ్య, కోశాధికారిగా దుంబాల శివగౌడ్‌తో పాటు పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

చేర్యాల, జనవరి 2 : పట్టణంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరుతూ తహసీల్దార్ సమీర్ అహ్మద్‌ఖాన్‌కు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కత్తుల భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారుల చేతుల్లో రైతులు మోసపోయే అవకాశం ఉందన్నారు. వెంటనే కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలన్నారు.

గురుకులానికి అనుమతించని ప్రిన్సిపాల్

చేర్యాల, జనవరి 2 : పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ లోనికి అనుమతించని ఘటన గురువారం చోటు చేసుకుంది. క్రిస్మస్ సెలవుల సందర్భంగా పాఠశాల నుంచి పలువురు విద్యార్థులు తమ గ్రామానికి వెళ్లి సెలవులు ముగియగానే తిరిగి గురుకులానికి వచ్చి తరగతులకు హాజరవుతున్నారు. సెలవులకు వెళ్లిన కొందరు విద్యార్థులు అనారోగ్యానికి గురికావడంతో గురుకులానికి చెందిన నలుగురు విద్యార్థులు ఆలస్యంగా తరగతులకు హాజరయ్యేందుకు రావడంతో ప్రిన్సిపాల్ వారిని పాఠశాలలోకి అనుమతించ లేదు. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాలకు చెందిన వారితో కొంత మేరకు వాగ్వాదానికి దిగారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల పేరెంట్స్‌తో మాట్లాడి సెలవులు పూర్తికాగానే ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా స్టూడెంట్స్‌ను సకాలంలో తరగతులకు పంపించాలని చెప్పడంతో సమస్య సద్దుమణిగింది.

రుణాన్ని స్వదినియోగం చేసుకోవాలి

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 2 : బ్యాంకర్లు అందిస్తున్న రుణాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పట్టణంలోని 15వ వార్డుకు చెందిన మహ్మద్ ఖయ్యూంకు ఎస్‌బీఐ నుంచి మంజూరైన ఆటోను గురువారం ఆమె అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, ఎస్‌బీఐ మేనేజర్ ప్రణీత్, మెప్మా కో-ఆర్డినేటర్ ముత్యాల రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవికుమార్ ఉన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

రెడ్డి బాలమణి భర్త ప్రభాకర్, నివాసం: సింగన్న గూడ గ్రామం, ములుగు మండలం, సిద్దిపేట జిల్లా అనే నేను 20-07-2004 తేదీనాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 6383/2004 ద్వారా ఎన్.లక్ష్మీ నారాయణ తండ్రి భూమయ్య మరియు జి.జైరాములు తండ్రి నర్సింగం నుండి గజ్వేల్ టౌన్ మరియు మండలం, సిద్దిపేట జిల్లా వద్ద గల సర్వే నెం.340/A, 341/E1, 341/UU3/1లో 100 చ.గజాల విస్తీర్ణపు ప్లాట్ నెం.75 మరియు 07-07-2011 తేదీనాటి రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.3160/2011 ద్వారా యెలిగేటి జగదాంబ భర్త సత్తయ్య నుండి సింగన్నగూడ గ్రామం ములుగు మండలం, సిద్దిపేట జిల్లా వద్ద గల 121 చ.గజాలు విస్తీర్ణపు ఖాళీ ప్లాట్‌ను కొనుగోలు చేశాను. నా ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.6383/2004, తేది: 20-07-2004 మరియు రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3160/2011, తేది: 07-07-2011 పోయినవి, ఎంత వెతికిననూ దొరకలేవు. ఎవరికైనా దొరికినచో తిరిగి అప్పగించగలరు.

సం/- పి. బాగయ